

## కుక్కపిల్ల కొండ

కళాత్మక దృష్టి ఉండాలే కానీ నడిచే మేఘాల్లో ఏనుగుల్నీ, కదిలే చెట్లలో నాట్యకత్తెల్నీ చూడొచ్చు. సువిశాలమైన ఈ ప్రపంచాన్ని మనం చూసే కోణమే దాన్ని అందంగా, చిత్రంగా ఆవిష్కరిస్తుంది. అలాగే అచ్చం కుక్కపిల్ల ముఖాన్ని పోలి కనిపిస్తున్న చైనాలోని ఓ కొండ ఇప్పుడు ఇంటర్నెట్లో సందడి చేస్తున్నది. అక్కడి ఇచాంగ్ ప్రాంతానికి వెళ్లినప్పుడు తాను తీసిన ఫొటోలను చూస్తున్న ఓ డిజైనర్ ఈ చిత్రమైన ఆకృతిని గమనించి 'పప్పీ మౌంటెయిన్' అంటూ నెట్లో పెట్టాడు. ఇక, చెప్పేదేముంది, అక్కడికి పర్యాటకులు సెల్ఫీల కోసం బారులు తీరుతున్నారని!